# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 22 డిసెంబర్ 2024

Digital Edition


## తప్పుడు ఆరోపణలు భరించలేకపోతున్నా




ప్రజా గొంతుక డెస్క్ రేవతి మృతి ఘటన నేపథ్యంలో చెలరేగిన వివాదంపై హీరో అల్లు అర్జున్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. శనివారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్..ఈ ఘటనలో గాయపడిన చిన్నారి శ్రీతేజ్ కోలుకోవాలని కోరుకుంటున్నా అని ఆకాంక్షించాడు. నేను ఎవరినీ తప్పుపట్టడం లేదని చెప్పుకొచ్చాడు. నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అది భరించలేకపోతున్నా అన్నాడు అల్లు అర్జున్.15 రోజులుగా ఇంట్లోనే కూర్చొని బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసాడు. ప్రభుత్వంతో నేను ఎలాంటి వివాదం కోరుకోవడం లేదన్న అల్లు అర్జున్%శా% తన వ్యక్తిత్వాన్ని హననం చేయాలని చూస్తున్నారని, సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధ కలిగించాయని చెప్పుకొచ్చాడు. అనుమతి లేకుండా వెళ్లామనేది తప్పుడు ఆరోపణ, రోడ్ షో చేశామని చెప్పడం సరికాదని కొట్టిపారేశాడు. అనుమతి లేకుంటే నేను అక్కడికి వెళ్లేవాడిని కాదన్నాడు. వేల మంది నన్ను చూడటానికి వచ్చారని%శా% రికి ధన్యవాదాలు చెప్పడానికి బయటికి వచ్చానని రాకపోతే పొగరు అనుకుంటారని వచ్చినట్టు చెప్పుకొచ్చాడు.తొక్కిసలాట గురించి మరుసటి రోజు తెలిసిందని.. తెలిసి కూడా నేను సినిమా చూస్తున్నానని అనడం సరికాదని సీఎం వ్యాఖ్యలను ఖండించాడు. క్రౌడ్ ఎక్కువగా ఉందని చెప్పగానే వెళ్లిపోయానని%శా% అసలు తన వద్దకు ఏ పోలీస్ రాలేదని స్పష్టత ఇచ్చాడు. ఘటన జరిగిన వెంటనే ఆస్పత్రికి వెళ్దామనుకున్నాని%శా% పోలీసులు నన్ను వెళ్లొద్దని చెప్పారని.. చిరంజీవి, పవన్ అభిమానులను పరామర్శించడానికి.. నేను ఎంతో దూరం వెళ్లానని నా అభిమానులకు ఇబ్బంది కలిగితే వెళ్లనా అని నిలదీశాడు. సినిమా హిట్ అయ్యాక విజయోత్సవం జరుపుదామనుకున్నామని ఈ ఘటన తర్వాత రద్దు చేసుకున్నామని వివరించాడు.



## మీ రుణం తీర్చుకోలేనిది

ప్రజా గొంతుక డెస్క్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు. అయితే ఆయన పుట్టినరోజు వేడుకలను ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాయి వైసిపి శ్రేణులు.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ, జనసేన నేత నాగబాబు ఇలా చాలామంది మాజీమంత్రి జగన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ని పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సభ్యుల రామకృష్ణారెడ్డి కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

అయితే తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఎక్స్ ( ట్విట్టర్) వేదికగా కృతజ్ఞతలు తెలుపుతూ ఓ ట్వీట్ చేశారు మాజీ సీఎం జగన్. " పుట్టినరోజు సందర్భంగా నాకు శు భాకాంక్షలు తెలిపిన వారందరికీ.. అలాగే పలు కార్యక్రమాలు నిర్వహించిన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నా ప్రతి అడుగులో నాకు తోడుగా ఉండి, నన్ను నడిపిస్తూ వెలకట్టలేని అభిమానాన్ని చూపిస్తున్న వైసీపీ కుటుంబ సభ్యుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది" అని ట్వీట్ చేశారు.





## యూట్యూబ్ హెచ్చరిక

## గైడ్‌లైన్స్ జారీ..

ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ ఓటీటీ వేదిక.. కంటెంట్ క్రియేట్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తన ఖాతాదారులందరికి కొత్త గైడ్‌లైన్స్ జారీ చేసింది.ఇకపై కంటెంట్‌కి వ్యతిరేకంగా తప్పుదారి పట్టించే థంబ్‌నెయిల్స్ పెడితే ఖాతాలను తొలగించనున్నట్లు ప్రకటించింది.

గతకొంత కాలంగా పలు యూట్యూబ్ ఛానల్స్ తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో యూజర్లను పక్కదారి పట్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం వ్యూస్ పొందడం కోసమే కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు క్లిక్‌బైట్ థంబ్‌నెయిల్స్, టైటిల్స్ పెడుతుంటాయి. అయితే ఇందులో ఏదైనా ఉంది అని యూజర్లు వీడియో ఓపెన్ చేసి చూస్తే.. అందులో వేరే సమాచారం ఉంటుంది. ముఖ్యంగా సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులకు సంబంధించిన విషయాలపై ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి.అయితే ఈ విషయంలో యూట్యూబ్ కఠిన చర్యలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేసింది. ఇకపై తప్పుదోవ పట్టించే క్లిక్‌బైట్ థంబ్‌నెయిల్స్‌తో పాటు టైటిల్ ద్వారా యూజర్లను తప్పుదోవ పట్టిస్తున్న యూట్యూబ్ అకౌంట్‌లపై చర్యలు తీసుకోబోతున్నట్లు ప్రకటించింది. వీటిని అనుసరించేందుకు యూట్యూబ్ ఛానెళ్లకు తగిన సమయం ఇస్తామని అధికారిక ప్రకటనలో తెలిపింది. ఒకవేళ ఛానల్ హద్దుమీరి.. నిబంధనలు పాటించకపోతే టర్మినేట్ చేయనున్నట్లు తెలిపింది.

## తెలంగాణాలో టాలీవుడ్‌కి బిగ్ షాక్



ప్రజా గొంతుక డెస్క్ భరతదేశంలో తెలుగు సినిమాను ఏ లెవెల్లో సెలబ్రేట్ చేస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మన తెలుగు హీరోలకే కాకుండా ఇతర భాషల్లో హీరోస్ కి వారి కల్ట్ సినిమాలకి మన తెలుగులో నెక్స్ట్ లెవెల్లో సంబరాలు థియేటర్స్ లో కనిపిస్తూ ఉంటాయి.తెలంగాణ ముఖ్యమంత్రి నుంచే హుకుం జారీ అయ్యింది. లేటెస్ట్ గా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేసారు. తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఇక ఇక్కడ ఎలాంటి బెనిఫిట్ షోస్ ఉండవు అని అలాగే టికెట్ ధరల హైక్స్ కూడా ఇచ్చేది లేదు అంటూ తేల్చేసారు. దీనితో ఈ నిర్ణయం ఇపుడు షాకింగ్ గా మారింది.

మరి ఇదే అమలులోకి వస్తే రానున్న చిత్రాలకి తెలంగాణ మార్కెట్‌లో బరి దెబ్బ అని చెప్పక తప్పదు. మరి టాలీవుడ్ నిర్మాతలు ఈ సంచలన నిర్ణయం పట్ల ఎలా స్పందిస్తారో చూడాలి మరి. ఆల్రెడీ ఈ సంక్రాంతికి వస్తున్న బిగ్ ప్రాజెక్ట్ గేమ్ ఛేంజర్ కోసం నిర్మాత దిల్ రాజు పెద్ద ప్లాన్ నే సెట్ చేసుకున్నట్టుగా టాక్ ఉంది. కానీ ఇంతలోనే డైరెక్ట్ సీఎం నుంచే అనౌన్స్‌మెంట్ రావడం అనేది ఆ సినిమాకి మాత్రమే కాకుండా రానున్న కొన్నేళ్ల పాటు టాలీవుడ్ సినిమాకే దెబ్బ అని చెప్పి తీరాలి. మరి ఈ ఊహించని ట్విస్ట్ కి ఎలాంటి ముగింపు పలుకుతుందో చూడాలి మరి.





## రే మిస్టీరియో ఇక లేరు

ప్రజా గొంతుక డెస్క్ డబ్ల్యూ డబ్ల్యూ ఈ సూపర్ స్టార్ రే మిస్టీరియో జూనియర్ మామ మరియు ప్రముఖ మెక్సికన్ రెజ్లర్ రే మిస్టీరియో సీనియర్ 66 సంవత్సరాల వయసులో మరణించారు. కుటుంబ సభ్యులు నిన్న అదే విషయాన్ని ధృవీకరించారు.రే మిస్టీరియో సీనియర్ మరణం రెజ్లింగ్ వర్గాన్ని పెద్ద దిగ్భ్రాంతికి గురి చేసింది.మెక్సికోలోని లుచా లిబ్రే సన్నివేశంలో రే మిస్టీరియో సీనియర్ కీర్తిని పొందారు. లుచా లిబ్రే అనేది మెక్సికన్ ప్రొఫెషనల్ రెజ్లింగ్ జట్టు, ఇది రంగురంగుల ముసుగులు వేసుకున్న ప్రదర్శనకారులు మరియు వైమానిక కదలికలకు ప్రసిద్ధి చెందింది.రే మిస్టీరియో సీనియర్ వరల్డ్ రెజ్లింగ్ అసోసియేషన్ మరియు లుచా లిబ్రే ట్రిబుల్ ఎ వరల్డ్‌వైడ్ నుండి బహుళ ఛాంపియన్‌షిప్ టైటిళ్లను సంపాదించాడు. అతను ప్రపంచవ్యాప్తంగా అనేక రెజ్లింగ్ ఈవెంట్‌లలో పాల్గొన్నాడు, ఇందులో 1990లో వరల్డ్ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్ యొక్క స్టార్‌కేడ్ కూడా ఉంది.రే మిస్టీరియో సీనియర్ తన ఎగిరే స్టైల్ కిక్‌లకు ప్రసిద్ధి చెందాడు, ఇది ప్రత్యర్థిని ఏ సమయంలోనైనా మట్టిలో ముంచేలా చేస్తుంది.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్‌లో ఎత్నిక్ డే మరియు తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్‌ను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం సాంస్కృతిక అవగాహనను పెంపొందించడం సాంప్రదాయ వారసత్వాన్ని సంరక్షించడం మరియు తెలంగాణ యొక్క గొప్ప వైవిధ్యాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పారు. తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్‌లో కోడికూర, రవ్వ లడ్డు, సర్వపిండి ముద్ద గారెలు మరియు బెల్లం అన్నం వంటి అనేక రకాల సంప్రదాయ వంటకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ధర్మప్రకాష్ మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు జాతి వైవిధ్యాన్ని పెంపొందించుకోవాల్సిన ప్రాధాన్యతను నొక్కి చెప్పారు ఇలాంటి సంఘటనలు మన విద్యార్థులు తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి సహాయపడతాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు కవిత, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయగా, ఆహార పదార్థాల తయారీలో చైర్‌పర్సన్ మమత తదితరులు పాల్గొన్నారు...

# అమిత్ షాను వెంటనే భర్తరాఫ్ చేయాలి

/డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోదాసు నరేష్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



ఏద్దైతే పార్లమెంట్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేసిన డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోదాసు నరేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి ఎంతో ఆదర్శమైన నాయకుడు వారి స్ఫూర్తిని నేటి యావత్ భారతదేశ సమాజం తీసుకుంటుంది ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిన మహనీయుడు ఉన్నత చదువులు చదివి మంచి మార్గదర్శి అయిన నాయకుడు యువతి యువకులకు భారతదేశ సమాజానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే ఒక ఉన్నత చదువులు చదివిన మేధావి అనే విద్యార్థుల మనసుల్లో నాటుక పోయింది అలాంటివారు నేటి సమాజానికి ఇన్స్పిరేషన్ నాయకుడు అన్నారు. వెంటనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను యావత్ భారత దేశ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు.

# వార్షిక తనీఖీల్లో భాగంగా గోదావరిఖని ఏసిపి కార్యాలయమును తనిఖీ చేసిన సిపి .

ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని






వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఏసిపి కార్యాలయమును రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తనీఖీ చేశారు. తనీఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ గారు ఏసీపీ రమేష్ గారిని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని సబ్%–%డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ఈ తనీఖీలో పెద్దపల్లి డీసీపీ చేతన ., గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సీఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆ హీరో ఏమైనా కాళ్లు చేతులు పోయాయా? సీఎం రేవంత్ రెడ్డి.

ప్రజా గొంతుకా న్యూస్ డిస్క్ డిసెంబర్ 21:

అల్లు అర్జున్ ను పరామర్శించిన శనీ సెలెబ్రెటీలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఓ బాలుడు నెలరోజులుగా ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతూ ఉంటే వీళ్ళు ఎవరైనా పరామర్శించారా? ఒక పూట జైలుకు వెళ్లిన హీరోని మాత్రం కాళ్లు చేతులు పోయిన మనిషిని చూడడానికి వెళ్లినట్టు వెళ్లారు. అక్కడే మైన కాలు పోయిందా? కన్ను పోయిందా? చేయి పోయిందా? కానీ ఆసుపత్రిలో ఓ ప్రాణం పోయింది. తప్పు చేసినవారికి శిక్ష పడాల్సిందే అని స్పష్టం చేశారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే, చట్టం ఎవరికి చుట్టం కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# మున్సిపాలిటీగా మారిన కేసముద్రం

అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు..ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన లికేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ప్రజా గొంతుక/ కేసముద్రం/ డిసెంబర్ /21



కేసముద్రం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ అనుముల రేవంత్ రెడ్డి లిముఖ్యమంత్రి సలహాదారులు గౌరవ శ్రీ వేం నరేందర్ రెడ్డి లిమహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళీ నాయక్ ఎంపీ శ్రీ పోరిక బలరాం నాయక్ డిసిసి అధ్యక్షులు శ్రీ జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లికేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అసెంబ్లీ సమావేశంలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు అసెంబ్లీ వేదికగా కేసముద్రం గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం పట్ల అల్లం నాగేశ్వర్ రావు గారు హర్షం వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారి, ఎమ్మెల్యే మురళి నాయక్ గారి, ఎంపీ బలరాం నాయక్ గారి సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి అత్యధిక నిధులతో కేసముద్రం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తారు అని అన్నారు..

# రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి కామారెడ్డి జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో. నిర్వహణ ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 21.12.24





రక్త దానంతో మరొకరికి ప్రాణదానం అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదానం తో మరొకరికి అత్యవసర సమయంలో ప్రాణదానం చేసిన వారమవుతామనీ అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ లో రక్తాన్ని నిలువ చేయడం జరుగుతుందని, అత్యవసర సమయంలో వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయశాఖ ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొంటున్నారని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తెలిపారు. సుమారు 60 యూనిట్ల రక్తం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, టీ.ఎన్.జి. ఒ.అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ, పలుశాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అనుభవం ఉన్న వారిని రాతప్రక్ష రాయమనడం సిగ్గుచేటు

సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్.కామారెడ్డి లో రాస్తారోకో
– కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి 21.12.24.




23 సంవత్సరాల అనుభవమున్న కాంటాక్ట్ ఏఎన్ఎం లను ప్రస్తుతం పరీక్ష రాసిన తర్వాతనే రెగ్యులర్ చేస్తామని చెప్పడం సిగ్గుచేటని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండా తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని కాంటాక్ట్ ఏఎన్ఎంలు మున్సిపల్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈ ఉద్యోగంలో చేరే సమయంలోనే పరీక్షలు రాసే ఉద్యోగంలో చేరడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాము ఎన్నోసార్లు తమను రెగ్యులర్ చేయాలని కోరిన ఆ ప్రభుత్వం చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము రెగ్యులర్ అవుతామని ఎన్నో కలలకు కన్నామని ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ మాదిరిగానే వ్యవరిస్తుందన్నారు. ఏ పనిలోనైనా అనుభవం ముఖ్యమన్నారు. కామకు ప్రాక్టికల్ నాలెడ్జి ఉందని దాని ఆధారంగానే తమను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఏదో కారణం చెప్పి తమను ఈ ప్రభుత్వం తొలగించాలని చూస్తుందని, తమను రెగ్యులరైజ్ చేసే వరకు తాము ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు కొత్త నరసింహులు, ఆశా వర్కర్లు దీవెన, కవిత, అర్సియా, సంధ్యారాణి, స్వరూప, రేణుక, జోష్ణ దేవి, మౌనిక, విజయ, గంగమని, ఫ్లారెన్స్, బాలబాయి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్. ముగింపు ఉత్సవాల.క్రీడాకారులకు బహుమతులు అందజేత

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.
21.12.24.



ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకరావాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సి.ఏం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఏం. కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 16 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించడం జరిగాయని, 8000 మంది క్రీడాకారులు గ్రామ స్థాయిల్లో 13 ఈవెంట్లలో పాల్గొన్నారని, ఒకవేయి మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ రివెంట్లలో విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు క్రింగిపోకుండా మరోమారు క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలని అన్నారు. కష్టపడి చదవాలని ఏదో ఒక ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని అన్నారు. మత్తు పానీయాలకు, డ్రగ్స్ బారిన పడకూడదని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ,గ్రంథాలయాల్లో చదువుకొని 245 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండే గ్రంథాలయాల్లో చదవాలని సూచించారు. సెల్ ఫోన్ ల బారిన పడకూడదని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, హార్డ్ వర్క్ చేయడం ద్వారా రాష్ట్ర స్థాయి పోటీల్లో అవకాశం వచ్చిందని, మరింత కృషిచేసి రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని అన్నారు. అనంతరం విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వెల్గపూరి కర్ణాకర్ రావు ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడ్ మండలం, కొప్పోల్ గ్రామ వాస్తవ్యులు, కర్నాటి పూర్ణచందర్ రావు సోదరి వివాహ వేడుక మహోత్సవం వారి ఆహ్వానం మేరకు వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధువరులు పావని - వెంకటేష్ ను వికేఆర్ కన్స్ట్రక్షన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెల్గపూరి కర్ణాకర్ రావు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లమల మాధవి జగదీష్ రెడ్డి , రంగినేని నర్సింహా రావు, కాటేపల్లి రాధాకృష్ణ పంతులు,ఓబుల్ రెడ్డి,సూదిని జగదీష్ రెడ్డి,బొమ్ము శ్రీనివాస్ యాదవ్, కంసాని లక్ష్మారెడ్డి, కదారి అంజయ్య యాదవ్, జి ఎల్ ఎన్ రెడ్డి,కమిశెట్టి రవి, కజ్జం నాగభూషణం, గుండెబోయిన శ్రీను, నాగార్జున చారి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో విద్యార్థుల ఆందోళన.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 21:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల తెలుగు ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లడంతో తెలుగు ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తుండడంతో ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా మారింది

-మాజీ కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21 ( ప్రజా గొంతుక )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు సీయం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం చెక్కులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు.నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని, అనారోగ్యంతో కార్పొరేట్ లో వైద్యం చేపించుకున్న ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని శ్రీశైలం గౌడ్ తెలిపారు.ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అలీం ఉద్దీన్ అన్సారీ రూ. 60,000/- తలారి సంపత్ రూ. 60,000/- డి. లక్ష్మి రూ. 12,500/- టీ. కమల రూ. 20,500/- రూ 60,000/- సాంబశివ రావు లకు రూ.55,000/- ల చెక్కులను శ్రీశైలం గౌడ్ అందించారు.ఈ కార్యక్రమంలో దుర్గారావు, చాంద్ భాషా, మల్లం శ్రీను, గుబ్బల రమణ, నరేందర్, రజాక్, చోటు, తోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమోర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని కలిసిన హెచ్ ఏ.ఎల్, హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు

బాలానగర్ డిసెంబర్ 21 ( ప్రజా గొంతుక )



హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్.ఏ.డబ్ల్యూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించారు.హెచ్.ఏ.ల్ కు నూతనంగా నాలుగు హాస్పటల్స్ ఎంప్యానెల్ అయినా సందర్భంగా కూకట్పల్లి వై జంక్షన్ వద్దనున్న ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించి ఎండీ కిషోర్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారితో హెచ్.ఏ.ల్ నుండి వచ్చే ఎంప్లాయిస్, అధికారుల డిపెండెంట్స్ పేషెంట్స్ కు అన్ని రకాల మెరుగైన సేవలు అందించాలని వారికి తెలియజేసారు. వారు స్పందిస్తూ పేషెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామీ నిచ్చారు.మా దగ్గర అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని %శ్రీ% తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలి

-డిప్యూటీ మేయర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21 ( ప్రజా గొంతుక )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ లు ముఖ్య అతిధులుగా నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మ్యాథ్స్ మేళాలో పాల్గొన్నారు. మొదటిగా విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ పరికరాలను తయారు చేసి మేళాలో ప్రదర్శించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే గణితంపై ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థి దశ నుంచే గణితంపై దృష్టి సారించి బాలమేధావులుగా ఎదగాలని కోరారు.గణిత శాస్త్రం మానవ, సామాజిక అభివృద్ధిలో ఎంతో ప్రాముఖ్యత కలదని, గణితం లేకుండా మానవ ప్రగతిని అభివృద్ధిని ఊహించలేమని తెలుపుతూ...విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన కృత్యాలను తిలకించి, అనంతరం క్విజ్ , రంగోలి, గణిత నమూనాలా ప్రదర్శన నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రఘునాథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండల రాహుల్ విజ్ఞాన్ లో ఘనంగా గణిత దినోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్లమండల కేంద్రం లోని రాహుల్ విద్యాలయంలో గణిత దినోత్సవం సందర్భంగా ప్రధానాచార్యులు వర్మ రాజు అధ్యక్షతన గణిత విభాగం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు.గణిత దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థులు గణితం విశిష్టతను తెలుసుకుంటారని, గణితం సాధన చేయడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ తో పాటు పోటీ తత్వం పెరుగుతుందని, ప్రపంచంలో ఐటీ రంగం అభివృద్ధి చెందింది అంటే దానికి మూలం గణితమేనని, అలాగే గణితంలో రాణించడం వలనే ప్రపంచ దేశాలలో భారతీయులు మన్ననలు పొందుతున్నారని, మీరు కూడా గణితం పై ఆసక్తి పెంచుకుని గణితంలో పట్టు సాధించాలి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.అంతకుముందు గణిత శాస్త్రవేత్తల గురించి ముఖ్యం గా ఆర్యబట్ట ,శ్రీనివాస రామానుజన్ గురించి గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు.అనంతరం గణిత విషయాలను తెలియ పరిచే సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎంవీల్ నరసింహ రావు,దగ్గుపల్లి రాజా,లావణ్య, సంధ్య,కోమలి ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుల సదస్సును జయప్రదం చేయాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి డిసెంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కళాకారులు తమ ఆటపాటలతో ఉద్యమాన్ని భుజాన వేసుకొని నడిపించిన ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివారం హైదరాబాదులోని బాగు లింగంపల్లి ఓంకార్ భవన్ లో జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం జరుగు కళాకారుల ధూమ్ ధామ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.కళాకారులకు రావలసిన హక్కుల కోసం కృషి చేయాలని ప్రభుత్వం ఉద్యమకారులను కళాకారులను ఆదుకోవాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు



# బింగిస్వామి దంపతులను సన్మానించిన రామకోటి రామరాజు

గజ్వేల్ డిసెంబర్ 21( ప్రజా గొంతుక )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం నాడు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి కురుమ జన్మదిన పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బింగి స్వామి దంపతులను శాలువాతో సత్కరించి భద్రాచల ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ... బింగి స్వామి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ కురుమ సమాజానికి సహాయ సహకారాలు అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్న బింగిస్వామి కురుమ జన్మదిన సందర్భంగా వారికి చిరు సత్కారం చేయడం ఆనందంగా అన్నారు.



# కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్‌కు ఘనంగా నివాళులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 21

పర్యావరణహిత వాహనాలు భవిష్యత్తు అవసరం బీఆర్ఎస్ యువ నాయకుడు మరియు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్ చెరులోని వేణు మోటార్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారుపటాన్చెరువు మండలం పోచారం గ్రామానికి చెందిన సాయి కొడుకు మొదటి పుట్టినరోజు కార్యక్రమం అశోక్ నగర్ వేడుక కన్వెన్షన్ హాల్లో జరగగా కలిసి ప్రిథ్వీరాజ్ కలిసి ఆశీర్వదించడం జరిగిందిబిఆర్ఎస్ పార్టీ నాయకుడు మిరాజ్ ఖాన్ సోదరి వివాహానికి హైదరాబాద్ అత్తాపూర్ ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ లో కార్యక్రమానికి ప్రిథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది



# విద్యుత్ సమస్యలు రాకుండా పరిష్కారానికి కృషి చేస్తాం కౌన్సిలర్ సాంబయ్య గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 21 నర్సంపేట

నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా పరిష్కరించడానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన 22వ డివిజన్ కౌన్సిలర్, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ఏ ఈ విజయభాస్కర్ లైన్మెన్ రాజు పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయి పటేల్ ఎన్ ఎస్ యు ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన బిజెపి నాయకులు

తమ కుటుంబాన్ని ఆదుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు కుటుంబసభ్యులు మృతుడు నరసింహా కుటుంబానికి డబుల్ బెడ్ రూం 30 లక్షల రూపాయల కేటాయింపు ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 21



గత నెల లో పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన నరసింహా కుటుంబానికి డబుల్ బెడ్ రూం ముప్పై లక్షల రూపాయలు కేటాయించడం తో తమకు న్యాయం చేసిన అందరికీ మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యంగా నరసింహా మృతి చెందిన రోజున వారి కుటుంబానికి అండగా నిలిచి తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చేసిన మెదక్ ఎంపీ రఘునందనరావు జిల్లా కలెక్టర్ క్రాంతి బిజెపి పార్టీ బొల్లారం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జిల్లా పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి శ్రీకాంత్ చారి లకు ఆ కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కృషి మరువలేనిది అని అన్నారు మెదక్ ఎంపీ రఘునందనరావు తో చర్చించి జాతీయ స్థాయి అధికారులతో మాట్లాడి తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చేయడంలో ఆనంద్ కృష్ణారెడ్డి పాత్ర మరువలేనిదని వారు అన్నారు అంతేకాకుండా బొల్లారం మున్సిపల్ పరిధిలోని అందరు కౌన్సిలర్లు తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు డబుల్ బెడ్ రూం కేటాయించడంలో సహాయసహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు వ్యక్తపరిచారుమృతుడు నరసింహా కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ఎప్పుడూ పేదలకు సాయం చేయడం లో ఎప్పుడూ ముందుంటుందని అన్నారు మెదక్ ఎంపీ రఘునందనరావు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సహకారం వల్లే మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చేయగలిగామని జాతీయ స్థాయి కర్మ చారి అధికారులతో సంప్రదింపులు జరిపి ఆయన ముప్పై లక్షల రూపాయలు కేటాయించేలా చేయడం జరిగిందని తెలిపారు నిరుపేదలకు ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి ఆయా కుటుంబాలను ఆదుకుంటూ తనవంతు కృషి చేస్తానని మరో సారి ఆయన ఉద్ఘాటించారు

# భారత ప్రభుత్వం నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సుప్రీం కోర్ట్ సామాన్యుడుఅయినా కాట కుమారస్వామికి

ప్రజా గొంతుక**న్యూస్ డిసెంబర్ 21 చెన్నారావుపేట**


GOVERNMENT OF INDIA
DEPARTMENT OF JUSTICE, MINISTRY OF LAW & JUSTICE
NATIONAL LEGAL SERVICES AUTHORITY
Diary No.1922/NALSA/LA-2024/
Dated: 10th December, 2024
(BY SPEED POST)
The Member Secretary,
Telangana State Legal Services Authority,
Regarding D.No. 12/08429/2024
(Shreya Arora Mehta)
Officer on Special Duty



నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సుప్రీంకోర్టుకు ఉచిత న్యాయం కోసం దరఖాస్తు గత 30 రోజుల క్రితం దరఖాస్తును పోస్టు ద్వారా పంపి నా స్వీకరించి కేసు నెంబర్ 12/08429/2024 అప్లోడ్ చేయడం జరిగింది గత నాలుగు సంవత్సరాల నుండి రావికుంట చెరువు శిఖం భూమి కోసం ప్రభుత్వ అధికారులపై చెన్నారావుపేట ఎమ్మార్వో గారికి అనేక వినతి పత్రాలు ఇచ్చిన అన్యాక్రాంతం అక్రమ పట్టాలు చేసిన అధికారులను ఎలాంటి చర్యలు తీసుకోకుండా పబ్లిక్ అథారిటీ పబ్లిక్ సర్వెంట్ అయినా అధికారులు ప్రభుత్వానికి శికం భూమిని అక్రమ పట్టాలు చేసిన గతంలో హైకోర్టులో లోకాయుక్తలో కేసులు వేసినప్పటికీ చెన్నారావుపేట ఎమ్మార్వో గారు శిఖం భూమిని ఇలాంటి పట్టాలు చేయలేదు ఇలాంటి పాసుబుక్కులు ఇవ్వడం లేదు అని ఆర్టిఐ ద్వారా విషయాన్నీ తెలపడం జరిగింది ఇరిగేషన్ అధికారులు పోలీసు అధికారులతో మత్తడి ధ్వంసం చేసి హైకోర్టు నుంచి నివేదిక ఇచ్చే క్రమంలో నీటి ఎద్దడి చాలా తీవ్రతంగా ఉంది సిమ్ములు పనిచేయడం లేదు అని అని తప్పుడు సమాచారం ఇస్తూ ఉన్న విషయాన్ని ఒక ఎకరానికి రెండు సర్వే నెంబర్లు పూర్తి ఆధారాలతో 54 పేజీలతో నేషనల్ లీగల్ సర్వీస్కు సాక్షాదారులతో పంపడం జరిగింది ప్రభుత్వ అధికారులు ఎన్ని కంప్లీట్ చేసిన ప్రభుత్వ భూములు రక్షించే అధికారులు ప్రభుత్వం వైపు లేరు అని ఆ విషయాన్ని సమర్పించుకుంటూ వరంగల్ కలెక్టర్ గారిపై నర్సంపేట ఆర్డిఓ వారిపై ఎమ్మార్వో పై ఇరిగేషన్ అధికారులపై రిజిస్ట్రేషన్ అధికారులపై ఫిర్యాదు చేయడం జరిగింది అట్టి ఫిర్యాదు సానుకూలంగా తెలంగాణ స్టేట్ లీగల్ అథారిటీ ఫార్వర్డ్ చేసి హైకోర్టులో మరో7 రోజుల్లో పూర్తి నివేదిక ఇస్తామని లేక ధార తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఒక సామాన్యుడికి ఉచిత న్యాయం పొందాలంటే రాజ్యాంగంలో లిఖించబడిన సెక్షన్లు ఆధారంగా ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కుగా చట్టాలపై అవగాహనగా ప్రభుత్వ అధికారులు అయినా సామాన్యుడు అయినా చట్టం దృష్టిలో అందరూ సమానులే అని రాజ్యాంగంలో లిఖించి ఉంది నేషనల్ లీగల్ సర్వీస్ గురించి నాకు సహకరించిన ముదిరాజ్ న్యాయవాదులకు మరియు సమాచార పరిరక్షణ కమిటీ ప్రజాప్రతినిధులకు జల్లి గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల్లో అవేర్నెస్ పెంచడం కోసం ఎప్పుడు ముందుండే సమాచార పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి తెలిపినారు

# ఘనంగా కాకతీయ హై స్కూల్ వార్షికోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్ ప్రజా గొంతుక /షాద్ నగర్







షాద్ నగర్, భాగ్యనగర్ కాలనీలో గల టౌన్ గ్రీన్ పార్క్ గార్డెన్‌లో కాకతీయ హై స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, "విద్యార్థులు చదువును బలవంతంగా కాకుండా ఇష్టపడి నేర్చుకోవాలి. వారి లక్ష్యాన్ని చిన్న వయస్సులోనే నిర్దేశించుకొని, దానికి అనుగుణంగా ప్రణాళికలు రచించి ముందుకు సాగాలి. క్రమశిక్షణతో శ్రమించగలిగితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు" అని చెప్పారు. కాంపిటేటివ్ పరీక్షల సమయంలో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ నిలబడటానికి సానుకూల దృక్పథం అవసరమని సూచించారు. అలాగే, విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి గారి సేవలను ప్రశంసిస్తూ, గౌరవనీయమైన ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక అయినప్పటికీ, విద్యాభ్యాసంపై వారి నిబద్ధతతో కాకతీయ స్కూల్ స్థాపించి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం గొప్ప లక్ష్యంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్మీ జవాన్ చంద్రశేఖర్ ముదిరాజ్ గారి సేవలను స్మరించుకుంటూ, చిన్నారులు ఆర్మీ జవాన్‌ల వేషధారణలో చేసిన నృత్యం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. ఇటీవల మృతి చెందిన ఆర్మీ జవాన్ చంద్రశేఖర్ ముదిరాజ్ సతీమణిని సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, టీవీ రంగయ్య, కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్, ఉపాధ్యాయులు, ఇతర గౌరవనీయులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్ 21**



పటాన్చెరు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలో వ్యాపారస్తులకు స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు శనివారం హైదరాబాదులోని ఆర్ అండ్ బి కార్యాలయంలో సీఈ మధుసూదన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం లో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారుమియాపూర్ నుండి పటాన్చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఆయన తెలిపారు ఈ నేపథ్యంలో విస్తరణ మూలంగా పటాన్చెరువు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు గతంలో ఇది అంశంపై అప్పటి సీఈ గణపతి రెడ్డికి సైతం విజ్ఞాపన పత్రాన్ని అందించడంతోపాటు పటాన్చెరు పట్టణంలో స్వయంగా పర్యటించడం జరిగిందని తెలిపారు రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు ఎందుకు సానుకూలంగా స్పందించిన సీఈ మధుసూదన్ రెడ్డి ఈ అంశాన్ని జాతీయ రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట పటాన్చెరు పట్టణానికి సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

లంబాడా హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఆకాష్ నాయక్
ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై జరుగుతున్న అసత్య ప్రచారాలను జిల్లేడ్ చౌదరిగూడ మండల లంబాడా హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, "ఎమ్మెల్యే శంకర్ కేవలం బడుగు బలహీన వర్గాల నాయకుడిగా కాకుండా, తమ నియోజకవర్గ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్న నాయకుడు" అని పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం ఆయన ప్రభుత్వ మంత్రులను కలుస్తూ, అధికారులతో చర్చలు జరిపి నిధులను సమీకరించడంలో నిరంతరం శ్రమిస్తున్నారు. ఆకాష్ నాయక్ ఆగ్రహంతో పేర్కొన్నదేమిటంటే, "సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలి. కొన్ని ఛానళ్లు తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే శంకర్‌ను టార్గెట్ చేసి, అసత్య సమాచారాన్ని ప్రసారం చేస్తున్నాయి, ఇది చట్టపరంగా సరైంది కాదు" అని అన్నారు. తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలిఆకాష్ నాయక్ మాట్లాడుతూ, ఎవ్వరైనా ఎమ్మెల్యే శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే, లేదా తప్పుడు ప్రచారం చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాసేవలో నిమగ్నమైన నాయకుడిని ఇలాగే విమర్శించడం మంచి సంస్కృతి కాదని, ఇదంతా ప్రజాస్వామ్యానికి హాని చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఇటీవల అసెంబ్లీలో చోటు చేసుకున్న సంఘటనను బలవంతంగా వక్రీకరించి ప్రచారం చేయడం అసహజమని, ప్రజలు ఈ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శంకర్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై ప్రజలు స్పందించి నిజాలను తెలుసుకోవాలని ఆకాష్ నాయక్ కోరారు. "అభివృద్ధి పనులు అన్నింటికంటే ముఖ్యమైనవి. అలాంటి నాయకులను విమర్శించడం కాదు, వారి సేవలకు మద్దతు ఇవ్వడం ప్రజల బాధ్యత" అని ఆకాష్ నాయక్ హితవు పలికారు.

# షాద్ నగర్‌లో మహిళ హత్య కేసు: నిందితుడి అరెస్ట్

**ప్రజా గొంతుక /షాద్ నగర్**




షాద్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్యకేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని స్థానిక సీఐ విజయ్ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. డిసెంబర్ 15 రాత్రి, బుచ్చిగూడ అండర్ పాస్ బ్రిడ్జి కింద చెత్త ఏరుకుంటున్న పావని (35) అనే మహిళను వడ్డె వెంకటేష్ (40) అనే వ్యక్తి పాశవికంగా కొట్టి హత్య చేశాడు. పావని తన భర్త శ్రీనివాస్‌ను కలవడానికి మక్తల్ వెళ్లి వచ్చినట్లు చెప్పడం మీద వెంకటేష్ ఆగ్రహంతో ఆమెను కట్టెతో తలపై, శరీరంపై విచక్షణారహితంగా కొట్టాడు. గాయాల కారణంగా పావని మరణించగా, తెల్లారితేనికి వడ్డె వెంకటేష్ అక్కడి నుండి తనను దొరకకుండా రైల్వే స్టేషన్ ద్వారా కర్నూల్‌కు పారిపోయాడు. పావని హత్య కేసు ఆధారంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు, ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక మరియు మానవ రహిత సమాచారం ఆధారంగా, పోలీసులు కర్నూలు వద్ద నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. వడ్డె వెంకటేష్‌ను అదుపులోకి తీసుకోవడంలో సీఐ విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శరత్ కుమార్, మరియు పోలీసు సిబ్బంది కరుణాకర్, రఫి, మహేష్, రాజు కీలక పాత్ర పోషించారు. నిందితుడు వడ్డె వెంకటేష్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. శరత్ కుమార్ మాట్లాడుతూ, కేసు పూర్తి దర్యాప్తు జరుగుతోందని, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ ఘటన స్థానిక ప్రజలను ముంచెత్తగా, పోలీసుల చాకచక్యం కారణంగా నిందితుడి అరెస్ట్‌పై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.





# నెక్కొండలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 21 నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని సిబిసి చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాజ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు కార్యక్రమంలో చర్చి పాస్టర్. ఆశీర్వాదం పట్టణ అధ్యక్షులు పెంద్యాల హరిప్రసాద్, ఈదునురి సాయికృష్ణ కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి బి బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూమ్, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థినిల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి నోముల యాదగిరి, ప్రత్యేక అధికారిని విజయశ్రీ ఉన్నారు


# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ లోఘనంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 21.12.24.



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల యందు నేషనల్ మాథమాటిక్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి , జ్యోతిప్రజ్వలన చేసి,భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలైన మెమోరి గేమ్, సుడోకు, మాథ్స్ మేజ్, క్విజ్, పోస్టర్ ప్రెసెంటేషన్, షార్ట్ ట్రిక్స్ ఇన్ మాథ్స్ లను నిర్వహించి, గెలుపొందిన అధ్యాపకులకు, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉదయిని, గణిత విభాగాధిపతి శ్రీలత, ఫాకల్టీ జి. వనజ, స్టాటిస్టిక్స్ ఫాకల్టీ సుజాత, అఖిల మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు ని కలిసిన వంజరి లక్ష్మణ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 21 :

అలనాటి తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు సారథ్యంలో మెదక్ జిల్లా శివంపేట మండల తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నాయకుడిగా పనిచేసిన వంజరి గౌరీ శంకర్ పెద్ద కుమారుడు వంజరి లక్ష్మణ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అమరావతిలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# టీఎస్ యుటిఎఫ్ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ విద్య వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందు మండల విద్యాధికారి నోముల యాదగిరి మరియు సీనియర్ సభ్యులు బలెం పాండరయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఈనెల 28, 29, 30 తేదీలలో నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(%ూఖుఖీ% ) రాష్ట్ర 6వ మహాసభలు భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, 28వ తారీఖున జరుగు విద్యా వైజ్ఞానిక సదస్సుకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్లా నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి బి. సైదులు, ఉపాధ్యక్షులు ఏ యాదగిరి, విజయేందర్, ఉపాధ్యక్షురాలు విజయనిర్మల పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజా గొంతుక డిసెంబర్ 21 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలిమృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండలోని పెద్ద దర్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి ఆయన డిమాండ్.వారి మరణం బాధాకరమని ఆయన అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, రమావత్ తులిసిరాం,సయ్యద్, మైబెల్లి,ఆఫ్రోజ్, బాబా,రియజ్,తదితరులు ఉన్నారు.

# ట్రినిటీ విద్యాసంస్థలలో జ్ఞాన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా ప్రముఖ త్రినిటీ విద్యాసంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు త్రినిటీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన జ్ఞానసదస్సు నందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చౌటుప్పల్ మండల విద్యాధికారి అయిన గురువా రావు ధ్యానం యొక్క విశిష్టతలను తెలుపుతూ ధ్యానంలో కూర్చోవడం వలన మనసు శారీరక భాగాలు ఉత్తేజతను పొంది దైనందిన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనగలరని,విద్యార్థుల యొక్క ఏకాగ్రత పెరిగి వారు పటించిన పాఠ్యాంశాలను మననను చేయకనే గుర్తుండి సమయపాలనతో పరీక్షల నందు అత్యున్నత మూల్యాంకనంతో ముందడుగు వేయగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల విద్యార్థిని విద్యార్థులకు సమయ పాలన యొక్క విశిష్టతలను అవసరాన్ని వివరిస్తూ ఇవి ఆచరణకు రావాలంటే ధ్యానంతోనే మన ఋషులు మునులు అలవర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవరకొండ అయ్యప్ప స్వామి మండల పూజ

ప్రజా గొంతుక డిసెంబర్ 21 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి 38వ మండల పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అభిషేకధాత కాయితి నారాయణరెడ్డి చే గురు స్వామి చెలువేరు చంద్రమౌళి పెండెం కార్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా విశేషంగా హాజరైన భక్తులు అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నిజాంపేట్ జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21 ( ప్రజా గొంతుక )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జర్నలిస్టు కాలనీలోని చర్ల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో కాలనీ సభ్యుల అందరి ఆమోదం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, జర్నలిస్టు కాలనీ ఫౌండర్ ప్రెసిడెంట్, టి యు డబ్ల్యూ జే -143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ప్రధాన కార్యదర్శిగా టి యు డబ్ల్యూ జే జిల్లా నాయకుడు కొలిపాక వెంకట్, కోశాధికారిగా ఓర్సు లింగస్వామి ఎంపికయ్యారు. అసోసియేషన్ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు గుంటూరు శేఖర్, దామర జగదీశ్వర్ గుప్తా, ఉద్దండపురం వెంకటేష్, సిరిగిరి శ్రీనివాస్, ఈనాడు నరసింహులు వ్యవహరిస్తారని,కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ముక్కర్ల లాలయ్య, నాగేంద్ర చారి, ఉపాధ్యక్షులుగా దేవేందర్ గుప్తా, శ్రీనివాస్, రాము యాదవ్, మల్లికార్జున్, జాయింట్ సెక్రెటరీలుగా కృష్ణ, మారుతి కుమార్, కె వి సత్యనారాయణ, పి శ్రీనివాసరావు, హబీబ్, కార్యవర్గ సభ్యులుగా వార్త గోవిందరావు, కే లక్ష్మణ్, కే రమేష్, మహేష్, లక్ష్మణ్, మనీ, శ్వేత శ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ... కాలనీలోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.



# భారతీయ జనతా పార్టీ సంస్థగత ఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :ఎర్రగడ్డ ( హైదరాబాద్) డిసెంబర్: 21

భారతీయ జనతా పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా కేంద్ర,రాష్ట్ర,జిల్లా పార్టీల ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ప్రబాత్ నగర్ బస్తి కోఆర్డినేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాగి సత్యనారాయణ 296 బూత్ నంబర్ ముఖ్య అతిథిగా వచ్చేసిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు రిటర్నింగ్ అధికారి కిలారి మనోహర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ గిరిజన మోర్చా బానోత్ జ్యోతి నాయక్ ,జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజు, డివిజన్ అధ్యక్షులు రాజేష్ ,సీనియర్ నాయకులు నాగేష్ తదితరులు సమక్షంలో భావన బూత్ అధ్యక్షురాలుగా తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# నల్ల బెల్లం పటీకీ పట్టివేత కేసు నమోదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వరంగల్ టాస్క్ ఫోర్స్ మరియు నెక్కొండ పోలీసు పక్క సమాచారం మేరకు నెక్కొండ రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా నల్లబెల్లం మరియు పట్టికలను రవాణా చేస్తున్న 1 కొర్ర శ్రీను , 2 కొర్ర మాలు, 3 అంగోత్ లాలి, 4 కొర్ర భద్రమ్మ నక్కల గుట్ట తండా వాసులు అక్రమంగా తరలించి గుడుంబా తయారీకి రవాణా చేస్తుండగా వారి వద్ద 1080 కేజీ ల నల్ల బెల్లం మరియు 200 కేజీ ల పటీకీ స్వాదీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు




# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్,అండర్- 11,13,15,17,19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు...

## జమ్మికుంట మైనారిటీ బాలికల పాఠశాల

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఆదివారం రోజున శ్రీనివాస రామాంజనేయుల జన్మదిన రోజును పురస్కరించుకొని రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల ( గర్ల్స్. 1) విద్యార్థులు తేదీ 21 -12 శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రధానోపాధ్యాయురాలు నదియా, కు ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు..



# మొగరాలగుప్ప పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక డిసెంబర్ 21 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండల పరిధి లో గల ఎంపీపీఎస్ మొగరాలగుప్పా పాఠశాల లో ఎంతో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించడం జరిగింది. సెమీ క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులు దేవదూత,క్రిస్మస్ తాత రూపలతో పాఠశాల ఆవరణం లో ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. సెమీ క్రిస్మస్ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప భవాని ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్,బాబులాల్ అంగన్వాడీ రమాదేవి,వసంత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరు విద్యార్థులు




ప్రజా గొంతక న్యూస్/ చౌటుప్పల్

అండర్ 14 విభాగంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ చిన్న కొండూరు నుండి ఏడవ తరగతి చదువుతున్న ఎం ప్రణీత ఈ నెల చివరలో వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు హాజరవుతున్నారని ప్రధానోపాధ్యాయులు కే యాదగిరి రెడ్డి అన్నారు. సీఎం కప్ జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీల్లో చౌటుప్పల్ మండలం జెడ్పిహెచ్ఎస్ చిన్న కొండూరు పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు భువనగిరిలో జరిగిన ఫుట్బాల్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ చిన్న కొండూరుకు చెందిన విద్యార్థులు ఏడవ తరగతి చెక్క శివాని,బి మహాలక్ష్మి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు హకీంపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు కే యాదగిరి రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయురాలు ఉజ్జిని కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# గురుదేవ్ విద్యాలయము నందు ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్లమండల కేంద్రం లోని గురుదేవ్ విద్యాలయము నందు ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆద్యులైన శ్రీ శ్రీనివాస రామానుజం చిత్రపటానికి గణిత ఉపాధ్యాయ బృందం పుష్పాలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు సుమారు 350 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని, గణితం లో విభిన్న అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులను తయారు చేసుకుని వచ్చి , స్టాల్స్ ఏర్పాటు చేసుకుని, ఈ స్టాల్స్ ని చూడడానికి వచ్చిన విద్యార్థినీవిద్యార్థులకు చక్కగా తమదైన శైలిలో వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు హెచ్. జి. వి. ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహింపజేసిన గణిత ఉపాధ్యాయులు బి. మేఘన,పి. స్వాతి, నాగేంద్రమ్మ, భార్గవి,ఇందిర. మౌనిక ను,ప్రాజెక్టు ల రూపకల్పన లో చక్కని ప్రతిభ కనబరిచి,ఎంతో ఓర్పు తో స్టాల్స్ చూడడానికి వచ్చిన ప్రతి విద్యార్థి కీ వివరిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరినీ అభినందించారు. గణితం మన జీవన గమనం లో చాలా ఉపయోగకరమని,ప్రతి విద్యార్థి గణితాన్ని ఇష్టం గా నేర్చుకోవాలని సూచించారు. గణిత ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులకు అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం. వి. సుబ్రమణ్యం,జి. శ్రీనివాస్. ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బిజెపి నూతన బూత్ అధ్యక్షుల నియామక ప్రారంభోత్సవ కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 17నూతన బూత్ అధ్యక్షుల నియామకాల ప్రారంభోత్సవం కార్యక్రమం సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 2వ వార్డ్ లోని బూత్ నెంబర్ 202లో బిజెపి మున్సిపాల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ లోని 202బూత్ అధ్యక్షులుగా దేశెట్టి సాయి కుమార్ నియమితులైనారని బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రముక్ అరుముళ్ళ పోషం , బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు శిలారపు పర్వతాలు , అసెంబ్లీ ప్రముక్ పొల్సాని సంపత్ రావు , జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు ఎస్ ఎన్ సి వనజా , పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ, బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, శేకర్ మాస్టర్, 2వ వార్డ్ మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు దేవుని పరిచర్య సేవలు ప్రపంచ శాంతి కొరకు విస్తరించాలి







రీచ్ ఇండియా వ్యవస్థాపకులు లాకు నాయక్, రేణుక ధరావత్
రీచ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఏసుక్రీస్తు దేవుని పరిచర్య సేవలు విస్తరించాలని రీచ్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ ధరావత్ లాకునాయక్ రేణుక అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోని రీచ్ ఇండియా చర్చిలో రీచ్ ఇండియా వ్యవస్థాపకులు లాకు నాయక్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీచ్ ఇండియా, బంగ్లాదేశ్ శ్రీలంక నేపాల్ వంటి దేశాల్లోనే కాక భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, వంటి ఆరు రాష్ట్రాల్లో విస్తరించిందని అన్నారు. ఏసు క్రీస్తు ఉన్న ఇల్లు పరలోక పట్టణమని ప్రతి ఇంటిలో ఏసు ఉండాలని ఏసుక్రీస్తు ఉండిన చర్చిలు వ్యక్తులు, కుటుంబాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. రిచ్ ఇండియా చర్చ్ సంస్థలో పనిచేస్తున్న పాస్టర్లు సంఘస్తుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు అనంతరం ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లుబిషప్ సాల్మన్ రాజు, రెవరెండ్ జాన్ మార్కు, బిషప్ దుర్గం ప్రభాకర్, రెవరెండ్ అజారయ్య, బాబురావు, గాబ్రియల్, జేమ్స్, రీచ్ ఇండియా ప్రెసిడెంట్ డానియెల్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లింగా నాయక్, సైదా నాయక్, రాజేష్, పాస్టర్లు రూబెన్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో మైనారిటీ బాలికల విభాగం విద్యార్థుల ఎంపిక..

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అథ్లెటిక్ లో జమ్మికుంట ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థినిలు జిల్లా లెవల్ కు ముగ్గురు విద్యార్థినిలు స్టేట్ లెవల్ కు ఎంపిక అయ్యారు, ఇందులో 1, ఆశా బేగం, 2,జోయ, 3,ప్రణవి ఎంపిక అయ్యారు, ఈ సందర్భంగా 12 మంది విద్యార్థినిలు మైనారిటీ బాలికల పాఠశాల నుండి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని, పి ఈ టి టీచర్ హఫ్స విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలిపారు..

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ.

ఊషన్నపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం
ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ ఊషన్నపల్లిలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులుఉదయాన్నే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి, వారికి నిర్దేశించిన పాఠాలను చక్కగా బోధించారు. ఎల్కేజీ నుంచి ఆరు తరగతులకు సంబంధించిన తెలుగు, ఆంగ్లం, గణితం, పరికరాల విజ్ఞాన సబ్జెక్టులను చక్కగా బోధించారు. పిల్లలు పాఠ్యాంశాలను బోధిస్తుండగా, హెచ్ఎం ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ లు పర్యవేక్షించారు. తాము ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరించామనే ఆనందంతో పాఠశాల పిల్లలు ఎగిరి గంతులేశారు. భవిష్యత్తులో బాగా చదువుకుని పెరిగి, పెద్దయ్యాక టీచర్ల మవుతామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. స్వయంపాలన కార్యక్రమానికి ముందు పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. తరువాత పిల్లలు తయారుచేసిన గణితం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) ప్రదర్శించారు. మధ్యాహ్నం భోజన విరమానంతరం పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్లిన పి. మల్లేష్ అనే టీచర్లను హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్, పిల్లలందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, పి.మల్లేష్, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ ఆదా అవుతుంది: విద్యుత్ డిఈఈ విజయ్

ప్రజా గొంతుక /కేసముద్రం/ డిసెంబర్/ 21




వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖడిఈఈ విజయ్ అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలోవ్యవసాయ భూముల్లో శనివారం విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ ఆధ్వర్యంలోపొలంబాట, విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమంనిర్వహించరు. ఈసందర్భంగా రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చినవిద్యుత్ మోటార్లను పరిశీలించారు. కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదాఅయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆటో మెటిక్ స్టార్టారు వాడడం వలన విద్యుత్ నియంత్రన పాడయ్యే ప్రమాదం ఉందని తెలియ చేశారు.విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండాజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన తీగలు వాడడం, ఇంట్లో,బావుల దగ్గర ఎర్తింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పీవీసీపైప్స్ నీ వాడాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి , రావుల మురళి మరియు రైతులు, విద్యుత్ శాఖ నుండి కేసముద్రం ఏఈ రాజు, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీను, లైన్మెన్ ఆవుల శ్రీనివాస్, లైన్మన్ యశ్వంత్ మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రం లోని అయ్యప్ప స్వామిదేవాలయంలో అన్న ప్రసాద వితరణనను కోగంటి సూర్యచంద్ – సుష్మ దంపతులు కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాత మాట్లాడుతూ పూర్ణా పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మాలవేసి మండల దినములు పవిత్ర దీక్షలు చేసి ఎరిమేలి మసీదులో ఉన్న వావర్ దర్శించుకుంటున్నారు. అయ్యప్ప స్వామికి ఎరిమేలి మసీదులో వావర్ కు ఎలాంటి గురు శిష్యుల సంబంధాలుగాని లేవు, కొంతమంది కావాలని సృష్టించినవి అందువలన అయ్యప్ప పవిత్ర మాలవేసి వావర్ దర్శించుకోవడం హిందూ ధర్మానికి విరుద్ధం ఎవ్వరు కూడా అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన హిందూ భక్తులు ఎవ్వరు కూడా వావర్ దర్శించుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు డాక్టర్ సుమన్ కళ్యాణ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ బోరెం రాజశేఖర్ రెడ్డి కుంటల శశికాంత్ కొలను స్వామిదాస్ చోల్లేటి పాండురంగచారి గంట నాగరాజు పాశం కృష్ణ పాశం సాయికుమార్ బైరు వెంకటేశం తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు

# జనవరి 12,13,14 సూర్యాపేట లో జరిగే

ఆశీర్వద సువార్త స్వస్థత సభల పోస్టర్స్ ఆవిష్కరణ బిషప్ సాల్మాన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. డా. జలగం జేమ్స్ ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్21) సూర్యాపేట:




సూర్యాపేట పట్టణ కేంద్రం లోని రెవ. డా. ధరవత్ లాకు నాయక్ రేణుక రీచ్ ఇండియా చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల పోస్టర్స్ ను సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హోజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు ప్రార్ధించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,బానోత్ సుధాకర్,దానియేలు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్జయంతి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా త్రినిటీ విద్యాసంస్థలు విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణితము, భౌతిక శాస్త్రము మరియు మనోవిజ్ఞాన శాస్త్రములందు స్పర్థ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువా రావు ప్రారంభించి నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు తరగతి వారిగా ప్రశ్నాపత్రాలను ఇవ్వడం జరిగినది. ఇలాంటి పరీక్షలను నిర్వహించి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను వెలికితీయడం వలన మునుముందు జరగబోవు పోటీపరీక్షల నందు ఉత్తీర్ణతలను సాధించి లక్ష్యాలను చేరుకోగలరనే ఉద్దేశంతో త్రినిటీ విద్యాసంస్థలు రామానుజన్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ను బహుళైచిక ప్రశ్నాపత్రాలతో పోటీ పరీక్షలను నిర్వహిస్తుందని సవివరంగా డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల వివరించారు. ఈ కార్యక్రమానికి త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు పాల్గొన్నారు.

# పిల్లలకు సమతూల ఆహారం అందించాలి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి
మంద అశోక్



ప్రభుత్వం చేపట్టిన ఆహారోత్సవ కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల నందు జరిగిన పేరెంట్స్ మీటింగ్లో ప్రధానోపాధ్యాయురాలు బి విజయలక్ష్మి మరియు ఏఏపిసి చైర్మన్ ఆర్ లక్ష్మీ తిరుపతమ్మ పాల్గొనడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఈరోజు తెలంగాణ ఆహారోత్సవం లో భాగంగా పిల్లలకు సమతూల ఆహారం అందించాలని స్థానికంగా దొరికే పండ్లను, కూరగాయల ఆహారాన్ని అందించాలని తెలియజేయడం జరిగింది. అలాగే తయారు చేసిన వంటకాల గురించి, ఉపయోగించిన పదార్థాల గురించి, తయారు చేసిన విధానం గురించి,పోషక విలువల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయులతో విద్యార్థులతో వారికి ఇష్టమైన వంటకాలు ఏమిటో అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంట్లో ఆహారాన్ని తయారు చేసేటప్పుడు పిల్లలను సహాయపడవలసిందిగా పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులతో స్వయం పాలన విద్యార్థినీ విద్యార్థులు ఉదయాన్నే ఉపాధ్యాయుని, వేషధారణలో వచ్చి వారికి నిర్దేశించిన పాఠాలను చక్కగా బోధిస్తుండగా ప్రధానోపాధ్యాయురాలు బి విజయలక్ష్మి ఉపాధ్యాయులు షేక్ పాషా, ఎస్ బాబు, ఆర్ మంజూష లు పర్యవేక్షించారు. విద్యార్థులు వారు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరించామని ఆనందంతో ఉప్పొంగిపోయారు.ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ ఆర్ లక్ష్మి తిరుపతమ్మ, టీచర్స్ ఎస్కే పాష,ఎస్ బాబు, ఆర్ మంజూష, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎక్స్ పో

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణం స్థానిక గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ , కరెస్పాండెంట్ రజనీ దేవి లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 200 కు పైగా గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆసక్తికర పజిల్స్, ఆటలు ఆడి పిల్లలను అనందపరిచారు. ఈ ఎగ్జిబిషన్ లో త్రిగొనమెట్రీ పార్క్, జామెట్రీ పార్క్, కాసినో గేమ్, పైథాగరస్ సిద్ధాంతం నమూనా, పలు జ్యామితీయ, ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మన అందరికీ గర్వకారణం అనీ, ఆయన ప్రతిపాదించిన పలు సిద్ధాంతాలు నేటికీ కూడా గణిత శాస్త్రవేత్తలు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారని, ఆయన గణిత శాస్త్రమునకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రాయల్ ఫెలోషిప్ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం చాలా చక్కనైన గణిత నమూనాలను రూపొందించి, వాటిని వివరించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తూ గణిత ఎగ్జిబిషన్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజియుద్దీన్, రాజ్ కుమార్, నవ్య, సుష్మలత లను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చొని నెంబర్ ని ఫామ్ చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దగ్గు,ఆయాసంతో బాధ పడే వారికి మంచి అవకాశం.

.దనియలతో ఇలా చేస్తే ఏ వయసు వారికైనా వెంటనే దగ్గు,ఆయాసం నుంచి ఉపశమనం కలుగుతుంది
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 21.12.24.




1.బియ్యం కడిగిన నీటిని కలిపి ధనియాలు మెత్తగా నూరి,ముద్దగా చేసి దానికి పటికబెల్లం చేర్చి కొదిమోతదులో తింటే తర్చు వచ్చే దగ్గు ఆయాసం తగ్గుతుంది 2.ధనియాలు శుభ్రం చేసి తగు ఉప్పు కలిపి దోరగా వేయించి పొడి చేసుకొని రోజు ఒక్క గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో తీసుకోవాలి. ఇలా చేయడం వలన దగ్గు ఆయాసం తగ్గుతుంది.గమనిక :దీర్ఘకాలికంగా దగ్గు,ఆయాసం తో బాధపడుతున్నట్లైతే మమల్ని సంప్రదించగలరు

ఇట్లు,
ఆయుర్వేద నిపుణులు
డాక్టర్. శివశంకర్.
8978621320

# గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి. పాండురంగయ్య అధ్యక్షతన పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో ప్రత్యేకంగా పౌష్టిక ఆహారం అనే అంశంపై చర్చించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాలను ఆకు కూరగాయలను విద్యార్థులకు మంచి ఆహారాన్ని ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా 40 మంది విద్యార్థుల చేత గణిత నమోనాల ప్రదర్శన 40 నమూనాలు గణిత మేళాను స్థానిక మాజీ ఎంపిటిసి పద్మ రఘుగౌడ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రారంభించారు. వీటిని తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామ యువజన సంఘాల సభ్యులు విద్యార్థులను అభినందించారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణితంలో క్విజ్ గణిత పోటీలు ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సందేశాలు మొదలైనవి సూచించారు. తదుపరి గణిత ప్రదర్శనలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ బహుమతులు పెద్ద రేవెల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు మెమోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, సరిత, రుక్మిణి, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద, శంకర్, వెంకటయ్య, రఘు, ఆనంద్, మహిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యా ఉచ్చులో చిక్కుకోవద్దు

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్




మండల కేంద్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు యాంటీ నార్కోటిక్ కమిటీ ఆధ్వర్యంలో మార్గద్రవ్యాల సేవనం దుష్ఫలితాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోనకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ కె మధుబాబు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేవనం వలన కలిగే అనేక దుష్ఫలితాలను వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాల కు అలవాటు పడద్దని, అలవాటు పడితే ఆరోగ్యపరంగా, వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, ఆర్థిక పరంగా, సామాజికపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పొగాకు గుట్కా మద్యపానం లాంటి వ్యసనాలకు అలవాటు పడితే వాటికి బానిసలుగా మారి ఎంతో విలువైన భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, స్నేహితులు ఎవరైనా మాదకద్రవ్యాల ఉచ్చులో చిక్కుకుంటే పెద్దలకు తెలియజేయాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి ప్రిన్సిపల్ నళిని శ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్, కొండలరావు కూడా మాట్లాడారు. సమయపాలన నిరంతర ప్రయత్నం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జె జోనకల్ బాబు, యాంటీ నార్కోటిక్ కమిటీ కౌన్సిలర్లు వి రామకృష్ణ, పి లక్ష్మీకాంతం, ఏ తిరుపతిరావు, జి ప్రియ కుమార్ రెడ్డి ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులు, పోలీస్ శాఖ సిబ్బంది ఎఫర్ట్ సమస్త సభ్యులు పాల్గొన్నారు.

# మల్లికార్జున విద్యాసంస్థలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలోని మల్లికార్జున విద్యాసంస్థల్లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ వేడుకలు జరిగాయి. డిసెంబర్ 21న అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి పాల్గొని విద్యార్థులకు ద్యానం ప్రాముఖ్యతలను విశిష్టతను తెలియజేశారు. ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని క్రమశిక్షణ మరియు సద్బుద్ధి అలవర్చుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితశాస్త్రములు క్విజ్ ఏర్పాటు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ విధంగా ఒకేరోజు పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో విద్యానగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు దృష్టి ఫౌండేషన్ వారిచే నిర్వహించబడిన సంగీత విభావరి ఆహుతులను విశేషంగా అలరించాయి.

# గ్రామ స్థాయిలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం కప్.ఎమ్మెల్యే విజయ రమణారావు .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్






రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ పెద్దపల్లి జిల్లాస్థాయి టోర్నమెంట్ శనివారం రోజున ముగిసాయి. వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందిన జట్టులకు, విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ టోర్నమెంట్స్ ను ప్రవేశపెట్టారని చెప్పారు. ఇది క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నామని చెప్పారు. క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో క్రీడారంగం అభివృద్ధికి మునుముందు కూడా తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్డివైస్ఓ సురేష్, ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పిఈటిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు

దేవాలయం లో మౌళిక వసతులు కల్పించాలి. జై గౌడ సంక్షేమ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్.
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



పట్టణం లోని తాళ్ల గడ్డ లోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో శనివారం గౌడ సంగం కుల పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ సంక్షేమ సంఘ%శీ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం లో కుల పెద్దలు దేవాలయం చైర్మన్ బైరు వెంకన్న గౌడ్, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట్ల లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కేక్కి రేణి నాగయ్య తో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ అయన మాట్లాడుతు సూర్యాపేట పట్టణనికి చెందిన ఐతగాని మల్లయ్య కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా దేవాలయం లో తోరణాలతో అలంకరణ చేసి కుల పెద్దలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించిన్నట్లు చెప్పారు. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. దేవాలయం లో భక్తుల సౌకర్యర్థం మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ను కోరారు. ఎంతో పేరు గాంచిన ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐతగాని మల్లయ్య కుమారుడు డాక్టర్ సందీప్ గౌడ్ వివాహ మహోత్సవం సందర్భంగా అయన నివాసంలో మామిడి తోరణాల అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి చైర్మన్ బైరు వెంకన్న గౌడ్ సూర్యాపేట లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కెక్కిరేణి నాగయ్య గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు గౌడ్, కెక్కిరేణి ఆనంద్ గౌడ్, రాపర్తి రాము, నర్సింగ్ నాగరాజు, రాపర్తి సైదులు, బైరు నాగరాజు, కెక్కిరేణి యాదగిరి, రాపర్తి జానయ్య, దుర్గయ్య, రమేష్, లక్ష్మయ్య, సైదులు, నాగరాజు, నాగేందర్, సైదులు, పాపయ్య, రమేష్, పర్శి, దేవేందర్, నగేష్, మహేష్, అంజయ్య, పాల సైదులు, మరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నల్గొండ జోనల్ స్పోర్ట్స్ మీట్

ప్రారంభించిన అదనపు కలెక్టర్ పి. రాంబాబు, డి.ఎస్.పి జి. రవి ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్21) సూర్యాపేట:






పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో నల్గొండ సూర్యాపేట జోనల్ స్పోర్ట్స్ మీట్ ఖమ్మం రోడ్డు లోని బిబి గూడెం శ్రీ చైతన్య సిబిఎస్ ఇ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు ,సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి. రవి , డిఇవో అశోక్ లు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ వేడుకలకు నల్గొండ సూర్యపేట అన్ని బ్రాంచీల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని అందించి పోటీ తత్వాన్ని పెంచి విజయాన్ని సాధించే విధంగా విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నందుకు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ స్పోర్ట్స్ మీట్ నందు ఇండోర్ గేమ్స్ అవుట్ డోర్ గేమ్స్ తోపాటు యాక్టివిటీస్ ని నిర్వహిస్తున్నారు. స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ప్రతిభ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ ఎం. శ్రీధర్ రావు, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం. సుధాకర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ బి. జయరాం, సి ఏ సి ఎస్. వెంకటేశ్వర్లు, జోనల్ కోఆర్డినేటర్ నాగేందర్, ఆర్ ఐ సుజాత, అసిస్టెంట్ జోనల్ కోఆర్డినేటర్ ఎం. నాగేశ్వరరావు, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్స్ డీన్స్, ఇం ఛార్జిలు శ్రీ చైతన్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ దేవుడిని మొక్కినా.. ప్రచారం చేసుకోరు

మోదీ, అమిత్‌షాలు పబ్లిసిటీ చేసుకుంటారు.. రాహుల్‌కు, వారికి ఉన్న తేడాను గమనించాలి. కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– '



'రాహుల్‌గాంధీ ప్రతి రోజూ ఇంట్లో దేవుడికి మొక్కినా.. ఫొటోలు తీయించుకుని ప్రచారం చేసుకోరు. మోదీ, అమిత్‌షాలు మాత్రం దేవుడిని మొక్కినప్పుడు ఫొటోలు తీయించుకుని మరీ ప్రచారం చేసుకుంటారు. రాహుల్‌కు, వారికి ఉన్న తేడా ఇదే. ప్రజలు దీన్ని గమనించాలి" అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. భగవంతుడు, రాజ్యాంగం వేర్వేరు అంశాలని, ఈ మాత్రం జ్ఞానం అమిత్‌షా, బీజేపీకి లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. దేవుడిని ఎవరి మనసులో వారు మొక్కుకుంటారని, పార్లమెంటులో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. దేవుడి పేరు చెప్పుకుని బతికే బీజేపీ నేతలకు ఈ ఆలోచన లేక పోవడం బాధాకరమన్నారు. శనివారం అయన ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించడంపై రాహుల్‌గాంధీ గళం ఎత్తితే, ఆయనపై బీజేపీ ఎంపీలు దాడికి పాల్పడడాన్ని టీపీసీసీ తరఫున ఖండించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు ఒక ధైర్యం.. రక్షణ కవచమన్నారు. దాని వల్లే దేశంలోని ప్రజలకు హక్కులు అమలవుతున్నాయని, న్యాయం అందుతుందని, కులం– మతం అనే తేడాలు లేకుండా ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని చెప్పారు. మోదీ ప్రధాని అయ్యారన్నా.. అమిత్‌షా కేంద్ర హెూం మంత్రి అయ్యారన్నా ఆ రాజ్యాంగం వల్లేనని చెప్పారు. న్యాయశాఖ మంత్రిగా ఉన్న అంబేద్కర్‌కు రాజ్యాంగాన్ని నిర్మించే బాధ్యత ఇచ్చింది.. నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూనే అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ గుర్తు చేశారు. నిన్న, మొన్న పుట్టిన బీజేపీ నేతలు.. చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుంటే.. నెహ్రూ మునిమనుమడిగా కాపాడే బాధ్యతను రాహుల్‌గాంధీ తీసుకున్నారన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడే రాహుల్‌గాంధీని.. రాజకీయ కుట్రతో గత ఏడాదంతా పార్లమెంటుకు రాకుండా చేశారని, ఇప్పుడు కూడా ఆయన పార్లమెంటుకు రాకుండా దాడి చేసి అడ్డుకుంటున్నారన్నారు. అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించారని, ఆయన క్షమాపణలు చెప్పేదాకా రాహుల్‌గాంధీ పోరాటం ఆగదని అన్నారు. ఈ యుద్ధంలో రాహుల్‌గాంధీ ఏ పిలుపు ఇచ్చినా అమలు చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలుగా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.



# లక్ష్మీపురం బిజెపి బూత్ కమిటీల ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 21 దుగ్గొండి

దుగ్గొండి మండల రిటర్నింగ్ ఆఫీసర్ గడ్డం ఆంజనేయులు మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ మండల కో - రిటర్నింగ్ ఆఫీసర్ చెల్పూరి రాజు , శక్తికేంద్రం ఇంచార్జ్ లు మొకిడే ప్రభాకర్ సమక్షంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకొనిలి బూత్ కమిటీలను నిర్మించడం జరిగింది.లక్ష్మీపురం గ్రామం :1.7వ బూత్ అధ్యక్షునిగా లడే విశ్వనాధ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.2.8వ బూత్ అధ్యక్షునిగా ఎడ్ల శశిదర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెూలీ గాస్పెల్ ఫైర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్21) సూర్యాపేట:



ఏసుక్రీస్తు లోక రక్షకుడు అని అంతర్జాతీయ ప్రసంగికులు కె, ప్రకాష్ పాస్టర్ ఇమ్మానియేల్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోఅమ్మ గార్డెన్ సమీపంలో చింతల చెరువు మందిరం నందు శనివారం హెూలీ గాస్పల్ ఆధ్వర్యంలో ఫైర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని మానవాళికిఅంతటికి శాంతి ప్రసాదిస్తాడని అన్నారు. తన చెంతకు చేరిన వారికి అన్ని కష్టాల బాధల నుండి విముక్తి కలిగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు కీర్తనలను ఆలపిస్తూ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభువైన ఏసుక్రీస్తు ఆశీర్వచనాలు సేవకులు అందరిపై ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి, సైమన్ ఏసుక్రీస్తు సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం సేవిస్తున్న హెూటల్ పై ఎక్సైజ్ పోలీసుల దాడి మద్యం పట్టివేత.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 21.12.24.



"కామారెడ్డి పట్టణంలో అనుమతులు లేకుండా మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్న ఓ హెూటల్ పై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. పట్టణంలోని విజయ దుర్గ భవాని హెూటల్ లో మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కడైనా ఈవెంట్స్ నిర్వహించినప్పుడు ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ఈవెంట్లలో, హెూటళ్లలో అనుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు."

# ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానం

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 21 (ప్రజాగొంతుక) :




ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శనివారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మియాపూర్ సీఐ క్రాంతి కుమార్,ఎస్.ఐ నర్సింహ రెడ్డి,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం వాటిపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు.సంఘటన జరిగిన వెంటనే సాక్ష్యాలను తెలుసుకోవచున్నారు. ప్రతికాలనీ, అపార్ట్మెంట్లలో తప్పకుండా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,వెంకట్ సుబయ్య,లక్ష్మయ్య, సుదర్శన్,కిష్టయ్య, రాము,నవీన్,రవి, యాదగిరి,పాషా,మల్లేష్,జనప్రాయా నగర్ 2 అధ్యక్షులు పరమేష్,నగర్ 1 జయసూర్య,శివ కిషోర్,సత్యనారాయణ,కొండల్ రావు,బాలాజీ,లక్ష్మీ రెడ్డి,గౌరీ ప్రసాద్,కిరణ్,లింగ్ రెడ్డి,వెంకట్ రమణ,చందనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,ముజీబ్,రాజా,వాసి రెడ్డి,కులకర్ణి,డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ ను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండలం రావినూతల మరియు పెదబీరవల్లి గ్రామ పంచాయతీ లను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఎస్. ఏ. పి ఆశాలత సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ను స్వయముగా పరిశీలించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు త్వరగా సర్వే పూర్తి చేయుటకు పలు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, రావినూతల పంచాయతీ కార్యదర్శి డి.వినోద్ కుమార్, పెద్ద బీరవల్లి పంచాయతీ కార్యదర్శి టి.రాము మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనినారు.

# కేటీఆర్ పై కేసు కుట్రలో భాగమే

దేగల పాండు భువనగిరి డిసెంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి



కేటీఆర్ పై కేసు కుట్రలో భాగమే అని యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ బిఆర్ఎస్ .నాయకులు దేగల పాండు ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఫార్ములా కారు రేసులో ఒక పైసా అవినీతి జరగకపోయినా కావాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాజీ మంత్రి టిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ పై కక్ష సాధింపులో భాగంగానే అక్రమంగా కేసులు పెట్టి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు ఇచ్చిన హామీలు మర్చిపోవాలని ఏదో రకమైన డైవర్షన్ రాజకీయం తప్ప మరేం కాదు అని ఆయన అన్నారు ఎలాంటి అవినీతి జరగకుండా అవినీతి నిరోధక కేసులు పెట్టి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కారుకు తగిన విధంగా బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. అలాగే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 21 (ప్రజాగొంతుక) :



అన్ని మతాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని శనివారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కట్ చేసి క్రైస్తవ సోదరులకు, పాస్టర్లకు తినిపించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైస్తవులంతా సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి మరియు పాస్టర్లు ఆంటోనీ , ఏలీయా, డేనియల్, కరుణాకర్, మోసెస్, సునీల్, నటానిల్ క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 21 (ప్రజాగొంతుక) :



జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ప్రొఫెసర్ పి.చిరంజీవి పాల్గొని భారతరత్న సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం జీవితం, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు, వారికి గణితం పట్ల ఆసక్తిని కలిగించడానికి ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు.ఆయన జీవించింది కేవలం 32 సంవత్సరాలు మాత్రమే. ఆయన గణితశాస్త్రంలో సాధించిన ప్రగతిని గుర్తించి ఆయన గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేయడంతోపాటు ఆయన జన్మదినమైన డిసెంబరు 22ను జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా 2012 నుండి ప్రకటించి అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, అధ్యాపకులు నరోత్తమ రెడ్డి, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, అనిల్ కుమార్, మహేందర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు (ఫార్మర్ డిప్యూటీ రిజిస్ట్రార్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ) పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 21, నాగారం ప్రతినిధి దినేష్.




మేడ్చల్ జిల్లా, కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ సంఘాన్ని రాజు విచ్చేసి పిల్లలు రకరకాల వంటకాలతో ప్రదర్శన చేసిన స్టాళ్లను సందర్శించి ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అలాగే ఉపాధ్యాయులకు మెచ్చుకున్నారు. అలాగే ఫుడ్ ఫెస్టివల్ ని వీక్షించడానికి నాగారం చైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజె శ్రీనివాస్ గౌడ్ విచ్చేయడంతో స్కూల్ యాజమాన్యం సాలువతో సత్కరించారు, అనంతరం వారు ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను వీక్షించి సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను స్కూల్ యాజమాన్యాన్ని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ జావేద్, స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ గౌడ్, స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 21 (ప్రజాగొంతుక) :

అన్ని మతాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని శనివారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కట్ చేసి క్రైస్తవ సోదరులకు, పాస్టర్లకు తినిపించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైస్తవులంతా సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి మరియు పాస్టర్లు ఆంటోనీ , ఏలీయా, డేనియల్, కరుణాకర్, మోసెస్, సునీల్, నటానిల్ క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల కు అండగా సీఎం రిలీఫ్ ఫండ్...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన కొమ్మూరి

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మాజీ ఎమ్మెల్యే ,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. బచ్చన్నపేట మండలంలోని ,లింగంపల్లి గ్రామానికి చెందిన గర్నెపల్లి ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ (60000) చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అమ్ రాజ్ భాగ్యలక్ష్మి,యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఎద్దు హరీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదాల మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, వెంకట్ గౌడ్ తోపాటు పలు మండలాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు బాల్ రాజు ను సన్మానించిన
# కాంగ్రెస్ పార్టీ  మండల అధ్యక్షుడు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపుబాల్ రాజు పద్మశాలి సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా ఎన్నిక అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,జిల్లా సందీప్,కొండ హరికృష్ణ,ప్రకాష్,అఖిల్ మాల,తిరుపతి రెడ్డి,దాచేపల్లి అభి,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంభువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పోచన్నపేట గ్రామస్తులు బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి నీ వారికి ఐమాక్స్ లైట్లు కావాలని కోరడంతో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ఎంపీ కోటాలో ఐమాక్స్ లైట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ లైట్లను శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొచ్చన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ తో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, నల్ల మహేందర్,యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్, కొక్కలకొండ బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు..

# తండ్రికి తగ్గ తనయుడు వైయస్ జగన్

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఇటికాలపల్లి బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామలో మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ ఆధ్వర్యంలో 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు రోగులకు పండ్లు ,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు విద్యా, వైద్యం అందించడంలో తండ్రిని మించిన తనయుడిగా నిలిచారని వైయస్ఆర్ ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయ రాజు,చెన్నూరి వంశి,రాజు తదితరులు పాల్గొన్నారు.



